




సోమవారం 29 డిసెంబర్ 2025 | పేజీలు : 10



3లో

వలసవాదుల చేతుల్లో పనులు,

స్థానికంగా శ్రమకు వంగని శ్రామికులు,,,,, పట్టించుకోని కార్మిక సంఘాలు,,,

నిర్జీవ వ్యవస్థకు దగ్గరవుతున్న కార్మికులు,,,

చోద్యం చూస్తున్న ప్రభుత్వ కార్మిక కార్యాలయాలు అధికారులు

వ్యవసాయ పనులు కూడా చేసుకోలేని తెలంగాణ కూలీలు,,,,

నామమాత్రంగానే సభలు జాతరలు నిర్వహిస్తున్న కార్మిక నాయకులు

# చేజారిపోతున్న ఉపాధి





# పేదలకు అండగా నేత్రామృతం

కంటి మందు కోసం కె వి కె తునికికి భాదితుల బారులు

16 వారాలు వేసుకుంటే చూపు స్పష్టం

వైద్యుడు విష్ణువర్ధన్ రెడ్డి

3లో





## కల్హేర్: 'ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు తొలగించొద్దు' బూర్గుల పోచయ్య

కల్హే ర్. 28. ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లా లోని మండలం కల్హే ర్ కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకంలో జాతిపిత మహాత్మా గాంధీ పేరు తొలగించవద్దని కల్హేర్లో ఆదివారం కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. సర్పంచ్ కోడి గంగారాం మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరు మార్చే యోచన మానుకోవాలని డిమాండు చేశారు. దేవదాస్, వీర్ శెట్టి తదితరులు పాల్గొన్నారు. పేరు మార్పు సరికాదు' వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ) – వి. బి. జి. రామ్ జి గా మారుస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర?యాన్ని వెనక్కి తీసుకోవాలని క ృషా?పూర్ కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ.. పేదల కోసం తీసుకొచ్చినటువంటి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దస్తవ్వ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో నూతన ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం...

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి పెద్దశంకరంపేట్ మండలంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన ముదిరాజ్ ప్రజా ప్రతినిధులకు పెద్ద శంకరంపేట మండల ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దుద్యాల మహారాజు హాజరై నూతన ప్రజాప్రతినిధులనుఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అంకితభావంతో సేవ చేయాలని, గ్రామాల అభివ ృద్ధే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ముదిరాజ్ సంఘం సామాజికంగా, రాజకీయంగా మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా నాయకులు సతీష్ ముదిరాజ్ బిజెపి సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు పత్రి రామక ృష్?, పల్లెబోయిన్ పున్నయ్య, జోడు రవీందర్, గాండ్ల సాయిలు, రవీందర్ ముదిరాజ్, నిదున రమేష్, మెట్ల సుధీర్, బద్దారం వెంకటేశం పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..




# ఏడుపాయల లో భక్తుల రక్షనే ముఖ్యం

### అప్రమత్తంగా విధులు నిర్వహించండి
### జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్

మెదక్ పాపన్నపేట (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 28: ఏడుపాయల వనదుర్గామాత ఆలయంలో ప్రతి ఆదివారం భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో, ఆలయ పరిసర ప్రాంతాల్లో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ ఆదివారం పరిశీలించారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే రోజుల్లో ప్రత్యేకంగా క్విక్ రెస్పాన్స్ టీమ్ (క్యూ ఆర్టీ) బందోబస్తును ఏర్పాటు చేస్తూ, జిల్లా పోలీస్ శాఖ నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు నీటి లోతు, ప్రవాహ తీవ్రత తెలియక ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉండటంతో, క్యూ ఆర్టీ సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా విధులు నిర్వర్తించడం వల్ల ఇటీవల అనేక ప్రమాదాలను నివారించ గలిగామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలు, డ్యామ్ సమీపంలోని నీటి ప్రవాహ పరిస్థితులు, భక్తుల రాకపోకలను పరిశీలించిన అదనపు ఎస్పీ , సిబ్బందికి తగిన సూచనలు చేశారు. అనంతరం వనదుర్గామాతను దర్శించుకున్న ఆయన, అధిక రద్దీ రోజుల్లో భక్తుల భద్రతకు ఎలాంటి లోపాలు తలెత్తకుండా ప్రతి ఒక్కరు సమన్వయంతో అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఆలయ ప్రధాన అర్చకులు శంకర్ శర్మ ప్రత్యేక పూజలు చేసి కండువాతో అదనపు ఎస్పీ ని సన్మానించారు. వెంట కొల్చారం ఎస్సై అహ్మద్ మోహినోద్దీన్ ఉన్నారు.



## కౌడిపల్లి సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్‌కు తోటి మిత్రుల ఘన సన్మానం

కౌడిపల్లి ప్రజా జ్యోతి డిసెంబర్ 28 మండల కేంద్రం కౌడిపల్లిలో ఇటీవల జరిగిన సర్పంచుల ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సర్పంచ్ చంద్రం క ృష? గౌడ్‌ను ఆయన చిన్ననాటి మిత్రులు ఘనంగా సన్మానించారు. పదవ తరగతి 1999%--%2000 బ్యాచ్‌కు చెందిన స్నేహితులంతా ఆదివారం కౌడిపల్లి ఎల్లమ్మ ఆలయం వద్ద కలిసి శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా తోటి మిత్రులు మాట్లాడుతూ, చిన్న స్థాయి నుంచి రాజకీయ ప్రయాణం ప్రారంభించి, గత 20 సంవత్సరాలుగా అంచెలంచెలుగా ఎదుగుతూ మేజర్ గ్రామపంచాయతీ అయిన కౌడిపల్లిలో సర్పంచ్‌గా గెలుపొందడం అభినందనీయమని అన్నారు. ప్రజల విశ్వాసంతో ఈ స్థాయికి చేరుకోవడం గర్వకారణమని పేర్కొంటూ చంద్రం క ృష? గౌడ్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

అలాగే, గ్రామ అభివ ృద్ధికి అంకితభావంతో పనిచేసి కౌడిపల్లిని మరింత అభివ ృద్ధి పథంలో నడిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.



ఈ కార్యక్రమంలో మల్లేష్, పోచ గౌడ్, శరత్ కుమార్, క ృష? గౌడ్, మహేష్, శంకర్ గౌడ్, మహేందర్, రమేష్ గౌడ్, రామ్మోహన్, నిజాం, రమేష్, నాగరాజు, గణేష్ గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## షాహిరి జమాతే ఆహేలే హదిస్ ఆధ్వర్యంలో ఉచిత రక్త పరీక్ష కేంద్రానికి విశేష స్పందన

కల్హే ర్ నారాయణఖేడ్:28.డిసంబర్.ప్రజా జ్యోతి. సంగారెడ్డి జిల్లా లోని నారాయణఖేడ్ ప్రాంత లోని షాహిరీ జమీయత్ ఆహేలె హదీస్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత రక్త పరీక్ష కేంద్రానికి విశేష స్పందన లభించిందని సంస్థ బాధ్యులు అబ్దుల్ నయీం (ఆసిఫ్), మంజర్, అబ్దుల్ మోహిత్ తెలిపారు.

నారాయణఖేడ్ పట్టణంలోని ఇబ్రహీం మసీదు వద్ద గ్లోబల్ డయాగ్నోస్టిక్స్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ ఉచిత రక్త పరీక్ష కేంద్రంలో మొత్తం 260 మంది ప్రజలకు రక్త పరీక్షలు నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్య పరిరక్షణ దిశగా ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. ముందస్తు వైద్య పరీక్షల ద్వారా అనారోగ్యాలను గుర్తించి సరైన చికిత్స పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉచిత వైద్య సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని వెల్లడించారు.



ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సహకారం అందించారని, గ్లోబల్ డయాగ్నోస్టిక్స్ సిబ్బందికి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు.



## సిర్గాపూర్ లో ఘనంగా కాంగ్రెస్ 141 ఆవిరావీ దినోత్సవ వేడుకలు

సిర్గాపూర్ డిసెంబర్ 28(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రావ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఆవిరావే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందఠరేగా కాంగ్రెస్ పార్టీ జెండాను శ్రీనివాస్ రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రావు మాట్లాడుతూ...బడుగు, బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమా%శీ%లో గ్రామ పెద్దలు కళ్యాణరావు పటేల్, ఉప సర్పంచ్ బిక్షపతి, నల్లవాగు సర్పంచ్ శ్యామ్, కద్పుల్ సర్పంచ్ విఠల్ రెడ్డి, అంతర్గామా సర్పంచ్ రవీందర్ పాటిల్, చిమల్పాడ్ సర్పంచ్ నరసింహ రెడ్డి, గార్డే గామ నగేష్, పొట్పల్లి తుక్కమ్మ, సర్పంచ్ తండా వినోద్, గోసైపల్లి నరేందర్, పోచాపూర్ ఉప సర్పంచ్ జార్జి, ఉప సర్పంచ్ జెమ్ల తండా శివాజీ, ఎస్సి సెల్ అధ్యక్షుడు క ృష?, జైరాజ్, భూమ్ గౌండ, తేజరావు, యేసు, మొహమ్మద్, ప్రకాష్, జుబేర్, హుసేని, అజీమ్, అబ్దుల్ హుస్సేన్, గంగారాం, మరియు సిర్గాపూర్ మండల గ్రామ కార్యకర్తలు, యూత్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి సేవ సమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరానికి అపూర్వ స్పందన గురుస్వామి కోస్గిర్ శివానంద్...



**కల్హే ర్./ నారాయణఖేడ్: 28.డిసెంబర్. ప్రజా జ్యోతి..** నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీరామ మందిరంలో అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. ఈ శిబిరంలో మొత్తం 51 మంది రక్తదాతలు స్వఛరేదంగా రక్తదానం చేసినట్లు అయ్యప్ప గురుస్వామి కోస్గికర్ శివానంద్ తెలిపారు.ఈ సందఠరేగా మాట్లాడుతూ... రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఆరోగ్యవంతుడు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. సమాజ సేవే లక్ష్యంగా అయ్యప్ప సేవ సమితి ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తుందని తెలిపారు. రక్తదాన శిభిరంకు సహాయ సహకారాలు అందించిన నాగిరెడ్డి, సుశీల మాతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో తెలంగాణ ఉత్తమ రక్తదాత అవార్డు గ్రహీత, ప్రముఖ సామాజిక సేవకర్త, ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి. ఓం ప్రకాష్, తదితర గురుస్వాములు, స్వాములు పాల్గొన్నారు.

# చేజారిపోతున్న ఉపాధి

## వలసవాదుల చేతుల్లో పనులు

**ప్రజా జ్యోతి రామాయంపేట డిసెంబర్ 28** కష్టేఫలి అనేది వాస్తవికమైన నానుడి కష్టం చేయకుండా ఎటువంటి ఫలితం మానవుడే కాకుండా ఏ జీవి పొందలేదనేది నిజం అందుకే చీమ కూడా శ్రమిస్తేనే దాని మనుగడ ముందుకు సాగుతున్నది ఇలా క్రూర జంతువైన వేటకు తన శ్రమను ఉపయోగిస్తేనే ఆహారం అందుతుంది మానవ జీవితం కూడా వేట అనే శ్రామిక పద్ధతిలోనే ప్రారంభమైంది ఒకప్పుడు ప్రతి పట్టణంలోనూ పల్లెలోనూ స్థానిక కార్మికులు కూలీలు రే కార్డించి జీవనోపాధిని పొందేవారు ప్రస్తుతం ఏ ప్రాంతంలో చూసినా స్థానికులు పనుల్లో కనిపించకపోవడం ఆర్థికంగా వెనుక పడడం కనిపిస్తున్నది కారణమేమంటే ముఖ్యంగా హమాలి కార్మికుల పనులను బీహార్ చత్తీస్గడ్ ప్రాంతాల కార్మికులు ప్రతి చిన్న పల్లెలో పట్టణంలో వేల సంఖ్యలో పనిచేస్తున్నారు ఐకెపి, లాంటి ప్రభుత్వ పనులు కూడా వలసవాదులు పనిచేయడం వల్ల స్థానికంగా ఉండే కార్మికులకు ఉపాధి లేకపోవడం గమనర్హం కానీ స్థానిక కార్మికులు ఏమాత్రం కూడా ఆసక్తి చూపకపోవడం వలస కార్మికులు లో ఉపాధి పొందడం కనిపిస్తున్నది గతంలో 100 కిలోలు 70 కిలోలు సంచులలో మోయా వలసి వచ్చేది 40 కిలోల ధాన్యం బస్తాలు ఇప్పుడు వాడుకలో ఉండడం తక్కువ బరువును స్థానికులు కూడా ఎంతో అలవోకగా చేయవలసి వస్తుంది కానీ పనిని మానేసి అచేతన పరిస్థితుల్లో స్థానిక కార్మికులు చౌకగా గుత్తా పనులకు మొగి చూపి ఉపాధిగా ప్రతిరోజు దొరికే పనులకు దూరం అవుతున్నారు అంతేకాకుండా ఖాళీ సమయాల్లో ఉండటం వల్ల తాగుడుకు బానిసలు అవుతున్నారు తమ ప్రాంతాల్లో తమ పనులు చేసుకోకపోవడం అతి చిన్న పనులు కూడా వలసవాదులకు అప్పగించడం పది సంవత్సరాల నుంచి కొనసాగుతున్న కార్మిక సంఘాలు ఏ మాత్రం కూడా చూడకపోవడం గ్రామ ప్రాంతాల్లో పట్టణ ప్రాంతాల్లో పల్లె ప్రాంతాల్లో కూడా స్థానిక కూలీలకు ఉపాధి చేజారి పోతుందని పరిశీలకులు అంటున్నారు తక్కువ పనికి ఎక్కువ లాభం పొందాలని కూలీలు కార్మికులు మాయలో పడిపోయారు చైతన్యం చేయవలసిన కార్మిక సంఘాలు పరిస్థితుల అవగాహన అయినా పట్టించుకోక సభలు సమావేశాలు జాతర పేరుతో ఉన్న వారిని ఎక్కువ శ్రమ లేని సంఘాలను ఎందుకు వేసుకొని ధర్నాలు ఉద్యమాలు చేస్తున్నారు ఇక్కడ ప్రతి ప్రాంతంలో చేజారి పోతున్న ఉపాధి హమాలి అసంఘటిత కార్మికుల కోసం ఆలోచించకపోవడం శోచనీయం ప్రతి రైస్ మిల్లు లో పరిశ్రమల్లో ఒక స్థానిక వ్యక్తి కూడా ఉపాధి పనులకు నోచుకోకపోవడం విచారకరం చిన్న పట్టణం నుండి పల్లె వరకు వేల సంఖ్యలో వలస కార్మికులు ఆక్రమించుకోవడం అది వారి తప్పు కాదు స్థానికంగా ఉన్న కార్మికులు పనికి లొంగకపోవడం యాజమాన్యానికి తలనొప్పిగా మారడం కూడా ఒక కారణం ఈ విషయంలో కార్మిక సంఘాలు నాయకులు గమనించకపోవడం విచారకరం స్థానిక కార్మికులను చైతన్యపర్చి స్థానిక ఉపాధి పనుల్లో ఐకెపిల్లో చేర్పించవలసిన బాధ్యత ఉన్నది కనీసం మన వరి నాట్లు మనం వేసుకోకపోవడం వాటిని కూడా బిహారి చత్తీస్గడ్ కార్మికులు వేయడం స్థానికంగా కూలీలు అచీతన స్థితి గురి అవుతున్నారు ఇక మన ప్రాంతాల్లో పనులు ఇతర ప్రాంతాల వాళ్లు చేసే వరకు సోమరిపోతు తనం ఇప్పటికీ పెరిగింది రాను రాను వలస కూలి కార్మికులకు పట్టా హక్కులు ఇచ్చినట్టు అవుతున్నదని పరిశీలకులు అంటున్నారు కార్మిక ప్రభుత్వ అధికారులు స్థానిక కార్మిక కూలీలకు అవగాహన కలిగించి పనులు చేయించాలి లేకుంటే బ్రిటిష్ వలసవాదుల కాలంగా మనం కూడా మన ప్రాంతాలను పనులు చేసుకోకపోతే జీవనాలు గమ్యాన్ని చేరవు అగం మీ గోచరంగా మారే అవకాశం ఉంది రామాయంపేట పట్టణం మండలంలో నిజాంపేట మండలంలో మండలాల్లో చిన్న పల్లె గ్రామాల్లో వేల సంఖ్యలో వలస కార్మికులు పని చేసుకుని సంపాదిస్తుంటే స్థానిక కార్మిక కూలీలు పని లేనట్టు రోడ్డుపై గుత్తాలకు వెతకడం ఆశ్చర్యకరంగా మారింది

# పేదలకు అండగా నేత్రామృతం

**మెదక్ కొల్చారం (ప్రజాజ్యోతి )** మానవునికి ఆవయవాలలో ప్రధాన మైనవి కళ్లు చూపు లేకుంటే ప్రపంచాన్నే చూడలేం అందుకే ( సర్వేంద్రియాణం నయనం ప్రదానం ) చూపు లేని వారికీ దృష్టి ని ప్రసాదించేందుకు జిల్లాలోని కౌడిపల్లి మండల పరిధిలో తునికిలో ఉన్నటువంటి డి.రామనాయుడు ఏక లవ్య పౌండేషన్ ఇంజనీరింగ్ కళాశాలలోని కృషి విజ్ఞాన కేంద్రంలో అతి తక్కువ ఖర్చుతో వైద్యులు నెత్రామ ృతం ద్వారా కంటిలో చుక్కలు వేస్తున్నారు. నెలలో రెండవ, నాల్గవ శనివారం నాడు వైద్యులు అందుబాటులో ఉంటున్నారు. ఇప్పటికే నేత్రామృతం కోసం దాదాపు 5 వందల మంది తరలివెళ్లి చుక్కలు వేయించుకుంటున్నారు. వెళ్లిన వారందరికీ టెక్నీషియన్ సృజన్ ఓపిక తో రెండు కళ్ళలో మూడు చుక్కలు వేస్తుంటారు.వేల రూపాయలు వెచ్చించి జంటనగరమైన హైదరాబాద్ కార్పొరేట్ ఆసుపత్రులలో కంటి పరీక్షలు చేయించుకొని అవసరం అయితే సర్జరీ చేయించుకున్న సరియైన చూపురావడం లేదు.ఈ నేపథ్యంలో కెవికే లో శాస్త్రవెత్తలు తయారు చేసిన మందు కంటి చుక్కలు వేసుకున్న వారికీ ద ృష్టి లోపం పోతుందంటున్నారు. కంటి పొరలతో ద ృష్టి మందగించిన కంటి లో దురద వంటి ఇబ్బంది పడుతున్న వారు నివారణ కోసం ఇది తెలుసుకుని మెదక్ జిల్లా నుండి కాకుండా నల్గొండ, నిజామాబాద్ జిల్లాల నుండి అత్యధిక సంఖ్యలో భాదితులు తరలి రావడంతో కె వి కె కిక్కిరిసిపోతుంది.




### 16 వారాలు వేసుకోవాలి.. వైద్యులు. విష్ణువర్ధన్ రెడ్డి

వయస్సు తో సంబంధం లేకుండా 5 సంవత్సరాల పై బడిన ఎవరైనా యువకులు, వ ృద్ధులు సైతం కేవలం 50 రూపాయలు చెల్లిస్తే అకౌంటెంట్ నర్సింహా పేరు నమోదు చేసుకోగానే హాలు లోకి వెళ్లి వేసుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.కంటికి సంబదించిన ఆయా రకాల పరీక్షలు నిర్వహించి అవసరమైన ఆయుర్వేద మందులు ఇస్తున్నట్టు అలాగే ప్రతి వారు 16 వారల పాటు కంటి చుక్కలు వేసుకుంటే ద ృష్టి లోపం పోతుందని వైద్యులు విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు.

### ఆయుర్వేద మందులు విక్రయం

ఇంజనీరింగ్ విద్యార్థులు అఖిల, బాలమణి, మల్లిక, రాధ, అంజలి, యామిని లు అలవేర, మునగఆకు షికాకాయ వంటి వివిధ రకాల మూలికలు, ఆయుర్వేద మందులు డాక్టర్ భవాని ఆధ్వర్యంలో కళాశాలలో తైరాడు, వంటి నొప్పులు, క్రొవ్వు వంటివి తగ్గించే విదంగా అలాగే ఆహారం లో తీసుకొనే మందులను తయారు చేసి విక్రయిస్తున్నారు.



## పేదల దేవుడు పోలీస్ నరేందర్ కోలుకోవాలి దత్తాత్రేయ ఆలయంలో ప్రజా సంఘాలు పూజలు

**నారాయణఖేడ్ డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి)**
పేద ప్రజల దేవుడు పోలీస్ నరేందర్ వెంటనే కోలుకోవాలి ఆదివారం నారాయణఖేడ్ లోని దత్తాత్రేయ ఆలయంలో ప్రజా సంఘాల నాయకులు అంజా గౌడ్, భీమ్ ఆర్మీ తుకారం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సిద్దిపేటకు చెందిన ఎ ఎస్ ఐ నరేందర్ మొన్న శుక్రవారం 26 రోజున రాత్రి పది గంటల టైం లో సిద్దిపేట నుంచి చేర్యాల డ్యూటీ కి బైక్ పైన వెళ్తున్న క్రమంలో కుక్క అడ్డురవడం తో ఎ ఎస్ ఐ నరేందర్ కు తలకు బలమైన గాయమై కోమలోకి వెళ్లారు. హుటా హుటిన సికింద్రాబాద్ లోని యశోద హాస్పిటల్ కి తీసుకువెళ్లి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. ఏఎస్ఐ నరేందర్ కు రోడ్డు ప్రమాదంలో గాయమైన విషయాన్ని నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రజలకు, ప్రజా సంఘాల నాయకులకు తెలియడంతో ఆయన త్వరగా కోలుకోవాలని దత్తాత్రేయ ఆలయంలో అర్చన చేసి, పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పోలీస్ డ్యూటీ లో నరేందర్ నారాయణఖేడ్ ప్రాంతంలోని నిరుపేదలకు ఉదయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎనలేని సేవలు చేశారన్నారు. పేద ప్రజల మధ్యలో ఉంటూ వాళ్ల కష్టసుఖాలు తెలుసుకుంటూ ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తూ నిరుపేద కుటుంబాలకి ఆర్థిక బాంధవుడిలా పేరు ఘన కీర్తి తెచ్చుకున్నారన్నారు. కరోనా సమయాల్లో కూడా ప్రాణానికి తెగించి కరోనా అచ్చిన రోగులకు చిరునవ్వు నవ్వి చేతిలో హ్యాండ్ ఇచ్చి నేనున్న భరోసా నీకేమి కాదని భరోసానిచ్చేవారని తెలిపారు. సిద్దిపేట నుండి నారాయణఖేడ్ వస్తే చాలు ఆయన కోసం జనాలు గు మిగుడి ఆయనతో కష్టసుఖాలు పంచుకున్న వారని ఆయన మాటలు విని చాలా సంతోషించే వారని, గుడులకు,విగ్రహాలకు, నీరు పేద కుటుంబాలకు, ఇల్లు లేని నిరుపేదలకు గృహ అవసరాలకు ఆర్థిక సాయం ఇచ్చేవారని తెలిపారు. ఈ ప్రాంతం అంటే చాల ప్రేమ అన్నారు. ఈ కార్యక్రమం లో అయన అభిమానులు, ప్రజా ప్రతినిధులు నర్స మాణిక్య%శ% ముదిరాజ్, రిపోర్టర్ రాములు, బాలరాజు, సత్యనారాయణ, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్పు ప్రభుత్వం విరమించుకోవాలి

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి




**అల్లాదుర్గం డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి)**
గత కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో జాతిపిత మహాత్మా గాంధీ పేరును నేడు కేంద్ర ప్రభుత్వం తొలగించడం విరమించుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ నిరసన వ్యక్తం చేశారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం తన జీవితాన్ని త్యాగం చేసి స్వతంత్రాన్ని సాధించి పెట్టిన జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడం బిజెపి ప్రభుత్వానికి సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ ఆశయ సాధనలో భాగంగా పేద ప్రజల ఉపాధి కోసం ప్రవేశపెట్టిన ఎన్ఆర్ఇజిఎస్ పథకానికి మహాత్మా గాంధీ పేరు పెట్టి జాతిపితను కాంగ్రెస్ పార్టీ గౌరవించిందని, కానీ నేడు కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీపై అక్రోశంతో గాంధీ పేరుని తొలగించి అవమాన పరుస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా వెంటనే కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకం పేరును యధావిధిగా మహాత్మ గాంధీ పేరుతోనే కొనసాగించాలని, లేనియెడల దేశవ్యాప్తంగా నిరసనలు ఉద ృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండా ఎగరవేసి కాంగ్రెస్ పార్టీ ఆవిరావ దినోత్సవం జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ రావు , ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బలరాం, ప్రధాన కార్యదర్శి బాల కిషన్ ,వివిధ గ్రామాల సర్పంచులు హరిక ృష? , శశిధర్ రెడ్డి, మాన్య నాయక్, నాయకులు మర్క రాములు, బాల్రాజ్, చాకలి నరసింహులు, చెన్నప్ప, చంద్రశేఖర్, , కిరణ్, శ్రీశైలం ,సిద్ధూ, బేతయ్య, శ్రీనివాస్, విట్టల్, కేశా నాయక్ సాయిబాబా ,జైపాల్, ఆంజనేయులు ,నాగరాజు, మదర్, క ృష?, హన్మే నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నిరసన



**కల్హే ర్ నారాయణఖేడ్, 28.డిసెంబర్: ప్రజా జ్యోతి** జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మ గాంధీ పేరును తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నారాయణఖేడ్ పట్టణంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నారాయణఖేడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తహేర్ అలీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ నిరసనలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోల సుధాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశాల మేరకు ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పిస్తూ దేశవ్యాప్తంగా విశేష ఆదరణ పొందిన జాతీయ ఉపాధి హామీ పథకంలో మహాత్మ గాంధీ పేరును తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆయన ఆరోపించారు. ఈ అంశాన్ని ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కేంద్రంలో ఈ నిరసన చేపట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే తన నిర?యాన్ని ఉపసంహరించుకోవాలని, మహాత్మ గాంధీ పేరును కొనసాగిస్తూ పథకాన్ని మరింత బలోపేతం చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, నూతన సర్పంచులు, సీనియర్ మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు.



## కాంగ్రెస్ సర్పంచులకు సన్మానం

**జోగిపేట పార్టీ కార్యాలయంలో సత్కార కార్యక్రమం**

అందోలు, డిసెంబర్28, (ప్రజాజ్యోతి): సర్పంచులుగా గెలిచిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు సత్కార కార్యక్రమం జోగిపేట పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఇటీవల జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి సర్పంచులుగా విజయం సాధించిన వారికి ఆదివారం జోగిపేట పార్టీ కార్యాలయంలో పార్టీ ఆవిరావ్ దినోత్సవ వేడుకల సందర్భంగా అందోలు మండల పార్టీ బాధ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక సత్కార కార్యక్రమం చేపట్టారు. అందోల్ మండల పరిధిలోని 25 గ్రామపంచాయతీలకు గాను 15 గ్రామ పంచాయతీలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది. కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిరావ్ దినోత్సవం సందర్భంగా స్థానిక జోగిపేట పార్టీ కార్యాలయ ఆవరణలో జెండా ఎగరవేసి పార్టీ అనుకూల నినాదాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మండల పరిధిలోని పంచాయితీలకు నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచులను సత్కరించారు. అందోలులో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసి గెలిచిన సర్పంచులు వీరే.. తెనుగు సునీత మహిపాల్(కన్సాన్ పల్లి), పి.హనుమంతు (రాంసాన్‌పల్లి), గజెందర్ గౌడ్ (కిచ్చినపల్లి), నాగరాజు (చింతకుంట), రవిందర్ (మన్సన్‌పల్లి), అంజమ్మ సత్యం (రోల్లపాడ్), సునిత అశోక్ (తాలెల్మ), ఎర్రోల్ల పూజా మాణిక్యం (కొండారెడ్డి పల్లి), ఓం సింగ్(కొండారెడ్డి పల్లి తాండ), లక్ష్మీ రాజేశ్వర్ గౌడ్ (కొడెకల్), రాంచెంద్రా రెడ్డి(సంగుపేట), దుర్గాప్రసాద్(అల్మాయిపేట), మల్లేశం (సాయిబాన్ పేట్), మల్లీశ్వరి విజయ్ కుమార్(అన్నా సాగర్), గోపాల్(పోసాన్ పేట్) లను అందోల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నూతనంగా ఎన్నికైన సర్పంచులను శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శివరాజ్, పట్టణ పార్టీ బాధ్యులు వెంకటేశం లు మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన సర్పంచులపై పార్టీని మరింత బలోపేతం చేసే గురుతర బాధ్యత ఉందన్నారు. ఆయా గ్రామాల్లో పార్టీ భవిష్యత్తు సర్పంచుల పనితీరుపై ఆధారపడి ఉంటుందని అందుకోసం పార్టీని మరింత పటిష్టపరిచేందుకు సర్పంచులు తన మన భేదాలు లేకుండా అందరికీ అందుబాటులో ఉంటూ మంచి పాలనను అందించాలని సూచించారు. ప్రజలకు ఏ ఇబ్బందులు ఉన్నా సకాలంలో స్పందించి సమస్య పరిష్కార దిశగా కృషి చేయాలన్నారు. ఆయా గ్రామాల్లో కచ్చితంగా నిర్వహించాల్సిన అదనపు పనుల విషయంలో మన మంత్రి సహకారం తప్పకుండా ఉంటుందని భవిష్యత్తులో పార్టీ మెజారిటీ పెంచేలా సర్పంచుల పనితీరు ఉండాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ కౌన్సిలర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, ప్రస్తుత ఉపసర్పంచులు పాల్గొన్నారు



# ఉపాధి హామీ పథకం పేరు మార్చొద్దు





## జోగిపేటలో కాంగ్రెస్ శ్రేణుల భారీ నిరసన ర్యాలీ

**అందోలు, డిసెంబర్28, (ప్రజాజ్యోతి):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చొద్దు అంటూ స్థానిక జోగిపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. జోగిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి గాంధీ పార్క్ వరకు నిర్వహించిన ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వందలాదిగా పాల్గొన్నారు. ఈ నిరసన ర్యాలీలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పేరును మార్చకూడదంటూ యధావిధిగా కొనసాగించాలి కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగించారు. గాంధీ పార్క్ లోని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి, వినతి పత్రం అందజేశారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు శివరాజ్ మాట్లాడుతూ.. సజావుగా కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చాలనుకునే కేంద్ర ప్రభుత్వం కుట్ర సరైనది కాదని, జాతిపిత గాంధీ పేరును రూపుమాపేందుకు బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఈ చర్యను తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలతో ఆందోలులో నిరసన ర్యాలీ చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులంతా ఉపాధి హామీ పథకం పేరును మార్చాలనే కేంద్ర ప్రభుత్వ వైఖరిని ముక్తకంఠంతో ఖండించారు. బిజెపి వ్యతిరేక నినాదాలు చేస్తూ హోరెత్తించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివరాజ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశం, రాష్ట్ర మార్కెట్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, ఏఎంసి డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అల్మాయిపేటలో పేదలకు స్వెటర్ల పంపిణీ

## -300 స్వెటర్లు అందజేసిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ రామశాస్త్రి



**అందోలు, డిసెంబర్28 (ప్రజాజ్యోతి):** మానవసేవే మాధవసేవ అన్న నానుడి నిజం చేస్తూ హైదరాబాద్ కు చెందిన ఓ సాఫ్ట్వేర్ ఉద్యోగి వృద్ధులకు, మహిళలకు గరంకోట్లు (స్వెటర్లు) పంపిణీ చేసి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. వృత్తిపరంగా సాఫ్ట్ వేర్ ఇంజనీర్ అయిన హైద్రాబాద్‌కు చెందిన రామ శాస్త్రి సహకారంతో గ్రామ మాజీ సర్పంచ్ రవిశంకర్, యువ నాయకులు తెనుగు రాజన్న ఆధ్వర్యంలో అందోల్ మండల పరిధిలోని అల్మాయిపేట గ్రామంలో ఆదివారం స్వెటర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామ శాస్త్రీ మాట్లాడుతూ.. పేదలకు సేవచేయాలనే సంకల్పంతో ప్రతియేటా సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. పేదలకు సేవ చేయడమే తన ధ్యేయమని, సేవచేయడంలోనే ఆనందం దాగి ఉందన్నారు. చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వృద్ధులకు మహిళలకు రక్షణగా ఉంటుందని ఉడతా సాయంగా స్వెటర్లు పంపిణీ చేసినట్లు రామ శాస్త్రి అన్నారు. తమ గ్రామంలోని పేదలకు హైద్రాబాద్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ రామ శాస్త్రి స్వెటర్లను పంపిణీ చేయడానికి ముందుకు రావడం పట్ల మాజీ సర్పంచ్ రవిశంకర్, యువ



నాయకుడు తెనుగు రాజన్నలు హర్షం వ్యక్తం చేశారు. మునుముందు గ్రామంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసేందుకు ఇతరులు కూడా ముందుకు రావాలని ఆకాంక్షించారు. 300 మంది వృద్ధులకు, పెన్షన్ దారులకు, మహిళలకు స్వెటర్ల పంపిణీ చేసిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బీరప్ప, మాజీ ఎంపీటీసీ వెంకటరెడ్డి, వార్డు సభ్యులు బిక్షపతి, ఇమ్రాన్, శ్రీశైలం, గ్రామ నాయకులు సత్యనారాయణ, శ్యామగౌడ్, అడివయ్య, డా.రవీందర్‌రెడ్డి, రాంరెడ్డి, రాజిరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, చంద్రయ్య, రవిగౌడ్, లింగం, బుచ్చయ్య, రాజన్నయువసేన నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా గ్రామ సంకీర్తన

**అల్లాదుర్గం డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. పుష్య ధనుర్మాసాలను పురస్కరించుకొని ఆదివారం అల్లాదుర్గంలో నిర్వహించిన గ్రామ సంకీర్తన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఆరోగ్య, భాస్కర పేరుతో గ్రామంలోని దేవాలయాల లో మొట్ట మొదటిసారిగా గ్రామ దేవతల సందర్శనతో పాటు ఆయా దేవాలయాలలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ప్రముఖ అర్చకులు శీలం కోట ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఊరేగింపుగా, భక్తిశ్రద్ధలతో, భజనలు, కీర్తనలతో స్థానికంగా ఉన్న ప్రముఖ దేవాలయాలు వెంకటేశ్వర స్వామి, వీరభద్ర, రేణుక ఎల్లమ్మ, కేశనాథ స్వామి, లక్ష్మీ నరసింహ స్వామి, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, హనుమాన్, శివాలయలు, పోలేరమ్మ, దుర్గమ్మ ,పోచమ్మ, కట్ట మైసమ్మ, సంగమేశ్వర దేవాలయాలు తో పాటు ఆయా దేవాలయాల్లో వందలాది మంది భక్తులు సంకీర్తన సందర్శనలో భాగంగా ఆలయాలలో కొబ్బరికాయలు కొట్టి, ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలో గ్రామ ప్రజలు ఒకేరోజు 57 దేవాలయాలను సందర్శించి తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందరరేగా గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంచరించుకుంది.

## ఉపాధి హామీ పథకం మాహత్మ గాంధీ పేరు కాదు మార్చేది పేదల బ్రతుకు మార్చాలి పట్లోల సుధాకర్ రెడ్డి



**నారాయణఖేడ్ డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి)** జాతీయ ఉపాధి హామీ పథకం లో మహాత్మ గాంధీ పేరు కాదు మార్చేది పేదల బతుకు మార్చాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి తెలిపారు. బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం మాహత్మ గాంధీ పేరు మర్చి పథకమును తొలగిచెందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రను గ్రామీణ ప్రజలకు తెలియ చేయాలని ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ పిలుపు ఇచ్చిందన్నారు.ఖేడ్ నియోజవర్గ కేంద్రం పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు నాయకులు జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ , నారాయణ్ ఖెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఆదేశానుసారం నియోజకవర్గం మండల కేంద్రం లో నిరసన కార్యక్రమలు చేపడుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి నిరసన తెలిపారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, ఆధ్వర్యం లో జడ్పీటీసీ లు, మాజీ ఎంపీపీలు,మాజీ, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, సర్పంచులు, సీనియర్ మండల కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అమ్మ దీవించు ప్రజా సేవకోసం నూతన సర్పంచులకు శక్తినియు ఎల్లమ్మ తల్లి గ్టుపు మచ్చేందర్





**నారాయణఖేడ్ డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి)** అమ్మ దీవించు ప్రజా సేవకోసం నూతన సర్పంచులకు శక్తినియు ఎల్లమ్మ తల్లి అని ఆదివారం బి ఆర్ ఎస్ నాయకులు జిఎంఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ గ్టుపు మచ్చేందర్ పేర్కొన్నారు. ఆదివారం పెద్ద కొడప్గల్ మండలం కౌలాస్ ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని నూతన సర్పంచులకు శు భాకాంక్షలు తెలియజేసి శాలువాలతో ఘనగ సన్మానించరు.

ఈ కార్యక్రమం లో కంగ్టి మండలం మాజీ జడ్పీటీసీ లలిత ఆంజనేయులు సెట్,కంగ్టి మాజీ ఎంపీపీ పి వెంకట్ రెడ్డి,చౌకన్పల్లి మాజీ సర్పంచ్ రాజు పటేల్,నాగూర్ బి సర్పంచ్ రాజు పటేల్, బీమ్రా బసవరాజు పటేల్, చాప్ట కె మాజీ సర్పంచ్, సంతోష్ మాలి పటేల్,సీనియర్ నాయకులు సంగప్ప,బసప్ప,కంగ్టి మండలం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు విశ్వనాథ్,క ృషా?పూర్ తాజా మాజీ ఎంపిటిసి అంజయ్య, సాగర్, సుక్కల్తీర్ట్ మాజీ సర్పంచ్ రమేష్ పటేల్,మాజీ ఎంపిటిసి అంబాజి పటేల్,మాజీ ఎంపిటిసి సాయిలు,మాజీ ఎంపిటిసి నూతన సర్పంచ్ గంగు పటేల్,క ృషా?పూర్ తాజా మాజీ సర్పంచ్ క ృషా?రెడ్డి,చాప్ట బి సర్పంచ్ మారుతి,సుక్కల దీర్త్ సర్పంచ్ నీలిష్,నాగూర్ బి సర్పంచ్ రాజు పటేల్,గాజులపాడ్ సర్పంచ్ సంతోష్ నాయక్,ఎడ్ల రేగడి తండ సర్పంచ్ బలరాం నాయక్,బాన్సువాడ డి సర్పంచ్ సౌజన్య మాణిక్ రెడ్డి,చౌకపల్లి మాజీ సర్పంచ్ రాజు పటేల్,బీమ్రా మాజీ సర్పంచ్ బసరాజ్ పటేల్,చాప్ట కె మాజీ సర్పంచ్ బసప్ప పటేల్, సంతోష్ మాలి పటేల్,దామరగిద్ద మాజీ సర్పంచ్ శంకర్ సాగర్,చాప్ట బి మాజీ సర్పంచ్ ప్రకాష్,నాగూర్ కె మాజీ సర్పంచ్ వీరప్ప,రాసలం మాజీ సర్పంచ్ ఉప్పరి సాయిలు సాగర్,సీనియర్ నాయకులు బాలాజీ పటేల్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల రాములు, జామ్గీ సీనియర్ నాయకులు మారుతి, చీమల్పాడ్ బసవరాజు పటేల్, సీనియర్ నాయకులు సాయి గౌడ్,చాప్ట బి సీనియర్ నాయకులు సంగప్ప, బసప్ప, సీనియర్ నాయకులు గుళ్ళే సతీష్,ప్రకాష్, శ్యామ్ నారాయణఖేడ్ మున్సిపల్ 8త్ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తుకారాం, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పేదల పాలిట పెన్నిది



## -అందోల్ యువజన కాంగ్రెస్ నాయకులు మల్లేశం, ప్రవీణ్

**అందోలు, డిసెంబర్28, (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ పేదలను బడుగు బలహీన వర్గాల ప్రజలను అక్కున చేర్చుకుంటూ ఎల్లప్పుడూ వారి పాలిట పెన్నిధిలా ఉంటుందని అందోల్ యువజన కాంగ్రెస్ నాయకులు మల్లేశం, ప్రవీణ్ లు పార్టీ ఆవిరావే దినోత్సవం సందరరేగా పార్టీ పనితీరును కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిరావే వేడుకలను పురస్కరించు కొని స్థానిక పట్టణంలోని పార్టీ కార్యాలయం లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో అందోల్ యువజన కాంగ్రెస్ నాయకులు మల్లేశం, ప్రవీణ్ లు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీన, అణగారిన వర్గాల పేదల పాలిట పెన్నిది అని అన్నారు. వెనకబడిన వర్గాల అభివ ృద్ధికి తోడ్పాటు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ ఆవిరావేం నుండి నేటి వరకు నిరంతరంగా శక్తివంచన లేకుండా క ృషి చేస్తుందని కొనియాడారు. నెహ్రూ మొదలు ఇందిరాగాంధీ వంటి నాయకులందరూ దేశ సామాన్య ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు అవసర మైన పాలనాపరమైన సంస్కరణలు తీసుకు వచ్చి తోడ్పాటునందించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాం లో పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు రూపుదిద్దుకున్నా యన్నారు. అవి నేటికీ ఆచరణీయమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శోభను మరింత ఇనుమడిం ప చేస్తూ సంక్షేమ పథకాల ఫలాలు సామాన్య ప్రజలకు అందేలా ప్రజా పాలన కొనసాగిస్తున్నారన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ సూచనలకు అనుగుణంగా ప్రజా పాలన ఫలాలను నిజమైన లబ్ధిదారులకు అందజేసే గురుతర బాధ్యత కాంగ్రెస్ పార్టీ సైనికులుగా మనందరిపై ఉందని, అందుకు తగ్గట్టుగా నడుచుకుంటూ పార్టీ ప్రతిష్టను మరింత పెంచేందుకు మనమంతా క ృషి చేయాలని అన్నారు.